# ఇక్కడ పెళ్ళిళ్ళు కుదర్చబడును

( అది నిరుద్యోగుల గది. గోడ వార ఓ మంచం. దాని మీద అస్తవ్యస్తంగా ఉన్న దుప్పటి. ఇంకో ప్రక్క నో టేబుల్. దాని మీద అద్దం, దువ్వెన, పౌడర్‌డబ్బా, కొన్ని పుస్తకాలూ, పత్రికలూ. మధ్యలో ఓ చెయ్యి లేని కుర్చీ. దాన్లో సుబ్బారావు కూర్చుని ఆలోచిస్తుంటాడు. అప్పిరావు సీరియస్‌గా ఆలోచిస్తూ పచార్లు చేస్తుంటాడు.)

అప్పిరావు : (ఆగి) గుడ్ ఐడియా!

సుబ్బారావు : ఏమిట్రా?

అప్పిరావు : ష్ ... పోయింది! ( మళ్ళీ పచార్లు )

సుబ్బారావు : బ్రహ్మాండమైన ఐడియా.

అప్పిరావు : ఏమిట్రా?

సుబ్బారావు : ష్ ... బాడ్ లక్ ... పోయింది ... ( నిట్టూర్చి లేచి పచార్లు )

అప్పిరావు : ఒరే సుబ్బారావ్! సిగరెట్టుందా?

సుబ్బారావు : లేదురా.

అప్పిరావు : పోనీ అగ్గిపెట్టుందా?

సుబ్బారావు : అదీ లేదురా.

అప్పిరావు : వెధవ పిచినోరూ, నువ్వూనూ... ప్రతిదీ లేదనడమేనా?

సుబ్బారావు : మనకి డిగ్రీ కాగితం తప్ప ఇంకేం లేదు కదా, గురూ! అయినా నాకు తెలీక అడుగుతానూ...

అప్పిరావు : నువ్వెప్పుడూ తెలీకే అడుగుతావని నాకు తెల్సు గానీ, సూటిగా అడిగెయ్.

సుబ్బారావు : సిగరెట్టు లేందే అగ్గిపెట్టె ఉంటే వ్యాపారం లాభం ఏమిటి, మై డియర్ అప్పిరావ్?

అప్పిరావు : అగ్గిపెట్టె ఉంది—ఒక సిగరెట్టియ్యి, గురూ అని దారే పోయే దానయ్యని అడుక్కుందామని.

సుబ్బారావు : మనవాళ్ళింకా అంతవరకూ ఎదగలేదు, మిస్టర్ అప్పీ!

అప్పిరావు : అందుకే కదా ఈ ఏడుపూ! అయినా. పరాయి జనం కన్నా మనం చాలా ఎదిగాం. మనం చాలా తెలివైన వాళ్ళం, సుబ్బారావ్!

సుబ్బారావు: కాపేం లాభం—వాళ్ళే మనల్ని కొట్టుకు తింటున్నారు.

అప్పిరావు : దానికేంలే గాని, మనం అమెరికాలో పుట్టి ఉంటుంటే విమానాల్లో తిప్పేవా రనుకో. ఎప్పుడూ కాలు క్రింద పెట్టకుండా విమానాల్లో పూరేస్తూ, గాలిలో షికార్లు చేస్తూ ఒక పూర్లో టిఫిన్ చేసి, ఇంకో పూర్లో టీ త్రాగి ... ఓహో! ఎంత గొప్పగా ఉండేది లైఫ్!

సుబ్బారావు : చిన్న డౌట్, గురూ!

అప్పిరావు: అదేమిటో బయట పెట్టవోయ్ డౌటేశ్వరావ్!

సుబ్బారావు : మనం పాకిస్తాన్‌లో పుట్టుంటే?

అప్పిరావు : అఘోరించినట్టే ఉంది నీ జోకు గాని, లాభం లేదురా. సిగరెట్టు లేందే నా బుర్రింక పని చెయ్యదు. పనిచేసినా, ఆలోచనలు రావు. వచ్చినా, చెప్పేవరకూ నిలబడవ్.

సుబ్బారావు : నీ వరస నాకేం నచ్చలేదురా, అప్పీ! రేపు నీకు ఉద్యోగం వచ్చి చస్తే ఉద్యోగులకి ఉచితంగా సిగరెట్లివ్వాలని సమ్మె చేయించేట్నన్నావ్.

అప్పిరావు : మరీ ఘోరంగా మాట్లాడ కొరే, సుబ్బీ! అసలు సిగరెట్టంటే ఏమిటనుకున్నావురా? ఒక్క దమ్ములాగితే ... అబ్బ ... ఆలోచన్లలా అలా గోదావరి వరదలా వచ్చేస్తాయిరా. వాటిని గట్టిగా పట్టుకుని కాగితం మీద పెడితే కవిత్వం అవుతుంది. కాన్వాసు మీద పెడితే చిత్రలేఖనం అవుతుంది ...

సుబ్బారావు : నా తలకాయ మీద పెడితే శ్రాద్ధం అవుతుంది.

అప్పిరావు : అంత స్పీడొద్దు, సుబ్బీ! గిరీశం, ద గ్రేట్ పొగత్రాగుట గురించే మన్నాడో తెలుసా, మై డియర్ వెంకటేశం? చెబుతా విను. పెన్నూ, కాగితం ఉంటే రాసుకో—నీ వెధవైనా ఏ ఇంటర్వ్యూలో నైనా అడిగితే అప్పజెబుదువు గాని.

ఖగపతి యమృతాము తేగా
భుగభుగమని పొంగి చుక్క భూమిని వ్రాలెన్
పొగ చెట్టయి జన్మించెను
పొగతాగని వాడు దున్నపోతై పుట్టున్.

అప్పిరావు : ష్... అడ్డు రాకు. శరీరం తేలిపోతుంది. ఐడియాలు యమ బ్రహ్మాండంగా వచ్చేస్తాయ్. హాయిగా, ఫ్రెష్‌గా క్రొత్త బ్లేడుతో గెడ్డం గీసుకున్నట్టుగా, అందమైన అమ్మాయితో మాట్లాడినట్టుగా ఫీలవుతాం. అదో అందమైన అనుభవంరా, సుబ్బారావ్!

సుబ్బారావు : అది స్టిల్ పిక్చర్, నాయనా!

అప్పిరావు: ష్. ముందు విను, బిడ్డా! తరవాత సిగరెట్లో ఫిలాసఫీ. సిగరెట్లాంటిదే రా జీవితం. కాలిపోయిన సిగరెట్లాగే గతించిన గతమంతా బూడిదేరా. అందుచేత లాస్ట్ పఫ్ ఆఫ్ ఎ సిగరెట్ ఈజ్ గ్రేటర్ దేన్ ఫస్ట్ కిస్ ఆఫ్ ఎ లేడీ అన్నారు—నా కంటే బాగా తలి వెరిసిన పెద్దలు. అంటే ఆఖరి పీల్పు పుందే..అది జవరాలి బుగ్గ మీద మొదటిసారిగా పెట్టుకున్న ముద్దు కన్నా తీయనైనదిరా!

సుబ్బారావు: లకాడమీ వారి అనువాదం కన్నా, ఘోరంగా ఉందిరా నీ అనువాదం.

అప్పిరావు: అనువాదం సంగతి వదిలెయ్ వోయ్. పాయింటు—పాయింటు పట్టుకో పై కొస్తావ్.

అంతేర వచ్చే జన్మలో నువ్వు దున్నపోతుగా పుట్టడం ఖాయం. ఇది గిరీశం నువ్వు పుట్టకుండానే నీ కిచ్చిన శాపం.

సుబ్బారావు : ఈ నిరుద్యోగపు బ్రతుకు కన్నా అదే నయంరా.

అప్పిరావు : అలా పెసిమిస్ట్‌గా మాట్లాడకూడదోయ్. ప్రతి విషయంలో నూ ఆప్టిమిస్టిక్‌గా ఉండాలి. ఫర్ ఎగ్జాంపుల్...సిగరెట్లో దోషాలు కాదు వెదకాల్సింది. సిగరెట్లో సైన్సుంది. ఫిలాసఫీ ఉంది. హిస్టరీ ఉంది ...

సుబ్బారావు : తలపోటు మందుందా?

అప్పిరావు : అదీ ఉంది. కావలిస్తే వివరిస్తాను విని ధన్యుడవై పో. సిగరెట్లో సైన్సు. సిగరెట్ వెలిగించి ఒక్కసారి అలా అలా పీలిస్తే ...

సుబ్బారావు : నోట్లోకి పొగ వచ్చును.

అప్పిరావు : చా నోర్ముయ్ ... అలా పీలిస్తే గుండెలు తేలికవుతాయ్.

సుబ్బారావు : ఆనక తూట్లు పడతాయ్.

ఇక సిగరెట్ల హిస్టరీ.. అంటే చరిత్ర.

సుబ్బారావు: ఆ చరిత్ర నలా తగలెయ్యరా, నాయనా! రాణిగారి ప్రేమ కథల్లా, రాజుగారి దండ యాత్రల వివరాల్లా చదివి బట్టీయం వేసి బియ్యే డిగ్రీ సంపాదించి బియ్యం కుండలో వేలు పెడతామని చూస్తుంటే బియ్యం దొరకటం లేదు, బ్రదర్!

అప్పిరావు: అంతేనోయ్—చదివిందానికీ, చేసే ఉద్యోగానికీ సంబంధం లేదు. అందుచేతే పాటాల్ని ముక్కు చివర్న పెట్టుకుని పరీక్ష హాల్లో కెళ్ళి సుయ్యమని చీదేసి చక్కా వచ్చి హాయిగా గాలి పీల్చుకోవాలి. లేపోతే ఎన్నాళ్ళకైనా ఒక ఇంటర్వ్యూలో నైనా కప్పు నెలా కొయ్యాలని గాని, ఫలానా ముక్క ఏ ఫామిలీ దనగానీ, ఫలానా యాసిడ్లో ఫలానాది కలిపితే ఏమొస్తుందని గాని అడుగుతున్నారా? లేదు లేదు. ఫలానా దేశం ప్రెసిడెం టెవరు? ఫలానా శాఖని నిర్వహిస్తున్న మంత్రెవరు? అంటూ యక్ష ప్రశ్న లేస్తున్నారు. కప్పల తక్కెడల్లా మంత్రి వర్గాలుంటూంటే—అవన్నీ ఎవడు గుర్తు పెట్టుకో గలడవో మరి.

సుబ్బారావు: గుర్తు పెట్టుకుని చెప్పినా ఈ మంత్రుల

సింహప్రసాద్

పేర్లకీ, వాళ్ళ బామ్మర్దుల వివరాలకీ, ఆ చెయ్యబోయే ఉద్యోగానికీ గల సంబంధం ఏమిటన్నది ప్రశ్న. అమెరికా ప్రెసిడెంటుకీ, ఇండియాలోని గువహాటికీ సంబంధం ఏమిటన్నది ప్రశ్న.

అప్పారావు: ఇంటర్వ్యూ చేసే వాళ్ళకి ఇంటర్వ్యూ చెయ్యడానికి వాళ్ళగ్గల అర్హతలేమిటో, వాళ్ళకున్న అధికారాలేమిటో మనం ప్రశ్నించాల్సిన టైమొచ్చింది, సుబ్బారావ్! నిన్నటి పేపర్లో చదవలేదూ? మొన్నేదో ఆఫీసులో జరిగిన ఇంటర్వ్యూలో ఇంటర్వ్యూ చేస్తున్న పెద్దల్ని మీరు నిజంగా బాగా జవాబులు చెప్పిన వాళ్ళని అపాయింట్ చేసుకునే అధికారం ఉందా లేక మీపై వాళ్ళో మంత్రులో ముద్దరేసి పంపిన వాళ్ళని మాత్రమే తీసుకోగల అధికారం ఉందా అని నిలదీశార్ట మన్లాంటి నిరుద్యోగులు. దానికి వాళ్ళేమన్నారో తెలుసా? ఏమీ అన్లేదు... నోరెళ్ళబెట్టి చూస్తూండి పోయారంతే!

సుబ్బారావు: ఇంటర్వ్యూల తీరు గురించి ఎంత చెప్పుకున్నా కంఠశోష తప్ప లాభం లేదు గానీ, ముందు ప్రస్తుతంలోకి రారా. అసలే కడుపులో ఎలుకలు పరుగెడుతున్నాయ్.

అప్పారావు: దాని గురించే కదా బుర్ర బద్దలు గొట్టుకుంటున్నారు.

సుబ్బారావు: ఆ పని మాత్రం చెయ్యకురా, బాబూ, పోలీసులు నన్ను లాక్కెళ్తారు.

అప్పారావు : బోడిజోకు పేంలేదు గాని, ముందు మన పరిస్థితేమిటో, మన మెక్కడెలాటి పరిస్థితిలో ఉన్నామో చెప్పు ( కుర్చీలో కూర్చుంటాడు. )

సుబ్బారావు : ఆరు నెలన్నుంచి ఇంటద్దె ఇవ్వలేదు గనుక ఇవాళ అద్దె పూర్తిగా ఇస్తే సరేసరి లేకపోతే మెడబట్టుకుని బయటికి గెంటేస్తానని మన వానరుడు అదే ఓనరు నాలుగోసారి వార్నింగిచ్చాడు.

అప్పారావు: ఒప్పుకున్నాను.

సుబ్బారావు: పాత బాకీకి శ్రీరామ చుడితే గాని, హోటల్లో అడుగు పెట్టనివ్వనని హోటలు అయ్యరు నిన్న రాత్రి కొట్టేంత పని చేసి మరీ మంగమ్మ అదే వంగయ్య శపథం చేశాడు.

అప్పారావు: అదీ నిజమే!

సుబ్బారావు: ఈపూట తిన్నినా, ఈ ద్పూటండా తిన్నినా మన దగ్గర పైసల్లేవు.

అప్పారావు: కటకటా!

సుబ్బారావు: కడుపులో ఆకలి మాత్రం మిషన్ ఆడేస్తూంది.

అప్పారావు: యమ కరకటా!


సుబ్బారావు: అంచేతిప్పుడు అర్జంటుగా డబ్బు పుట్టే మార్గం గురించి ఆలోచించు. కనీసం ఈ పూట భోజనానికైనా సంపాదించాలి.

అప్పారావు: లేకపోతే చస్తాం... అంతేనా?

సుబ్బారావు: ఇంకా నేను వోటర్ల లిస్టులోకి ఎక్క లేదురా, బాబూ, అప్పుడే చంపేస్తే ఎలా?

అప్పారావు: చావడానికీ, వోటర్ల లిస్టుకీ సంబంధం లేదురా. మన క్కావలసిన వారి పేళ్ళు సారీ పేర్లు...వాళ్ళు చచ్చినా...బతికినా సరే ఉంటాయ్. మన కక్కర్లేని పేర్ల వాళ్ళు బతికున్నా, సరే ఉండవ్. ఒక వేళ ఉన్నా ఆడవాళ్ళని మగవాళ్ళనీ, మగవాళ్ళని ఆడవాళ్ళనీ రాస్తారు.

సుబ్బారావు: ఒరే భారతం!



అప్పారావు: ఏంరా రామాయణం?!

సుబ్బారావు: కథలోకి రారా.

అప్పారావు: కథ పిడకల వేట కెళ్ళిందిరా.

సుబ్బారావు: కథ కాదు...మనమే వెళ్ళాలిప్పుడే కనక వానరు డొస్తే.

అప్పారావు: వచ్చితివా, వానరమిత్రమా, అని ఆనువుగా పద్యమో, పాటో ఎత్తుకుంటే ఎలా ఉంటుం దంటావ్?

సుబ్బారావు: చెప్పనా!

అప్పారావు: చెప్పు.

సుబ్బారావు: చెప్పుచ్చుకుంటాడు.

అప్పారావు: ఎవరు చెప్మా?
సుబ్బారావు : చుట్టుప్రక్క లిళ్ళవాళ్ళు.
అప్పారావు : అయితే పద్యాలన్నా, నాటక రంగమన్నా అంత దిగజారిందనా నీ ఉద్దేశ్యం?
సుబ్బారావు : దిగజారలేదు, డియర్! (పైకిచూపుతూ) పాతాళంబున ... (క్రిందికి చూపుతూ) ఇదిగో నాటకరంగం ... అంటే పాతాళానికంటే క్రింద ఉన్న దన్న మాట నాటకరంగం!
అప్పారావు : శ్రీశ్రీ గారి ఉవాచని కాపీ కొట్టినంత మాత్రాన నువ్వు గొప్పోడివైపోవు, ఏమా నాటక రంగం దిగజారిపోదు, మిస్టర్ సుబ్బారావ్! (నాటక ఫక్కీలో ) అయిననూ నిన్ను నిందించవలసిన పనేం? నీలాటి పలుగాకులు మమ్ము నాటక పక్షులమంటూ కారుకూతలు కూయుదురుగాక. మా నాటక రంగమును పక్షి ఈక కన్న తేలికగా తీసివేసినా వేయుదురు గాక...
సుబ్బారావు : నాయనా, నటశేఖరా!
అప్పారావు: అకటా ఎంతటిపరుషవాక్కు వినవలసివచ్చె! నాటకరంగమా!- ఎంతటి దుస్థితి వాటిల్లినది. మున్ను బళ్ళారి రాఘవ కాలంబున వినువీధుల్లో విజయ పతాక నెగురవేసి భరత ఖండంబు నలుమూలలా నీ కీర్తి దిక్కులు పిక్కటిల్లునట్లు ప్రతిధ్వనించినదే! అవురా! ఎంతటి దుష్కర్మ. ఎంతటి దురవస్థ! గంగా మహానదీ జలంబు వోలె హిమవత్పర్వతము నుండి ప్రవహించిన నీ వీ నాడు సైడు కాలువ నందుకూడా స్థానము చోటులేక విలపింపవలసి వచ్చెనా! ఆహా! కాలమెంత కుటిలచిత్త! లేనిచో నేడింత దుర్భర దౌర్భాగ్యమేల కలగవలసి వచ్చె? వచ్చెనుబో...ఏల ఇటు పలుగాకుల నోళ్ళ చిక్కి పలుపరి విధంబుల దూషణ లందవలసి వచ్చె? వచ్చెనుబో...నాటక రంగ ప్రియాగ్ర గణ్యుండనైన నేను నూనూగు మీసాల నూత్న యవ్వనము నాడె మొఖానికి రంగు పూసుకుని నాటకాలరాయుండన్న బిరుదము ధరించి మహోగ్ర భీకర పాత్రలు ధరించి స్త్రీ వృద్ధ పిల్లలను గడగడ లాడించిన ఈ అప్పారా వింకనూ ఆ కారు కూతలు విని బ్రతికి యుండుటేల? ఈ పరాభవాగ్నిని నాటకరంగము భరించిననూ, నేను భరించ జాలను గాక...జాలను. ఇది దుస్సహము. దుర్భరము. అవురా! ఎంతటి అవమానము! ఎంతటి పరాభవము! ...
సుబ్బారావు : ధూపం దీపం నైవేద్యం ఏమీలేకుండా ఈ పూనకా లేమిట్రా, బాబూ!
(అప్పారావు ఇంకా ఆ మూడ్ నుంచి బయటికిరాడు)
సుబ్బారావు : ( పిలిచి లాభం లేదని గ్రహించి గుమ్మం దగ్గరి కెళ్ళి ) వానరు డొస్తున్నాడోయ్.
అప్పారావు : (కంగారుపడి) వానరుడే? మన ఆంజనేయ స్వామే? చచ్చాంరోయ్ ... శ్రీ ఆంజనేయం ప్రసన్నాంజనేయం ... ఇప్పు డెలారా?
సుబ్బారావు : పచ్చితివా వానర మిత్రమా— అని పద్యం ఎత్తుకు ( మంచం మీద కూర్చుంటాడు. )
అప్పారావు : బాబ్బాబు! అలాగనకురా. నువ్వంటేనే షైకింగ్‌రా.
సుబ్బారావు : ఇది మరీ బాగుంది. ఇంకే సన్నాసీ దొరక్కపోతే వాళ్ళమ్మాయిని నీ కిచ్చి పెళ్ళి చెయ్యా లనుకుంటున్నాడ్రా.
అప్పారావు : నీ కో నమస్కారం గాని, ఇంకోసా రలా అనకురా, బాబూ! ఆ మాటలు వింటేనే బీపీ, హార్ట్ఎటాక్ ... అన్నీ వచ్చేస్తున్నాయే! ఇక ఆ గున్న ఏనుగుని చేసుకుంటే 'జగమే మాయ బ్రతుకే మాయ' అని పాడుకుంటూ రోడ్లు పట్టుకు పోవాలి.
సుబ్బారావు : అప్పు డే చంద్రముఖో దొరకపోదులే.
అప్పారావు : అదొక్కటి తక్కువ నా ప్రాణానికి. ఇప్పుడెలా, సుబ్బీ! ఇంట్లోంచి బయటికి గెంటేస్తాడో, ఏమోరా ఖర్మ!
సుబ్బారావు : నువ్విలాగే నాటకా లాడుతుంటే వూరికే గెంటరు... నాలుగు వాయించి మరీ గెంటుతారు.
అప్పారావు : తప్పే పోయింది. రేపు తిరిగ్గా లెంప లేసుకుంటాన్లే గాని, ఇప్పుడు తరణోపాయం ఏమిట్రా?
సుబ్బారావు : అవతార్ సుబ్బారావుని నే నున్నాగా. నువ్విలా పడుకో. జ్వరం వచ్చినవాళ్ళా పడుకోవాలి.
( అప్పారావు పడుకుంటాడు దుప్పటి కప్పుకుని)
సుబ్బారావు : కళ్ళు గట్టిగా మూసుకో. మధ్య మధ్య మూలుగుతుండమ్మా.
అప్పారావు : అలాగే కాని, నా ప్రాణాపాయాలు ఏలాగోలా పడకురా.
సుబ్బారావు : ప్రయత్నిస్తాను.
అప్పారావు : కనీసం ఒక రూపాయి బిళ్ళ అయినా పుచ్చుకోరా, బాబూ! పాంబారిడ్జీ అయినా లిపిక పాలే ఆత్మారాయుడు ఆగేట్టు లేడు.
సుబ్బారావు : అలాగే గాని, పడుకో—వచ్చేస్తున్నాడు. ( అప్పారావు పడుకుంటాడు. సుబ్బారావు పెద్ద మనిషి వాళ్ళా గుమ్మం దగ్గర కెళతాడు. )
సుబ్బారావు : రండి, సార్... ఆంజనేయస్వామిగారూ! రండి... రండి ... ( ఎవరూ రారు. అంతా నటన అంతే. ) మీకు అర్ఘ్యం ఇవ్వాలనే ప్రయత్నిస్తున్నా మండీ. ఇంతలో (అప్పారావు గట్టిగా మూల్గుతాడు ) చూశారా. వీడు మా అప్పారావేనండీ. నిజమండీ. పాపం నిన్నట్నుంచీ మూసిన కన్ను తెరవలేదంటే నమ్మండి. రోడ్డు ప్రక్క కాంపౌండర్ని పిలిస్తే ఏదో కషాయం నోట్లో పోసి, అదేదో క్రొత్తరకం జ్వరమన్నా డండి. ఏం చెయ్యాలో తెలీడం లేదండీ. ఒళ్ళు పేలిపోతోం దనుకోండి. కావలిస్తే మీరు చూడండి ... (అనే అప్పారావు చెయ్యి పట్టుకుని చూసి ) నూటిరవై డిగ్రీ లుంటుంది కదండీ టెంపరేచరా?
అప్పారావు : (కళ్ళు తెరిచి చూడకుండానే ) వూఁ. నూట మూడు.
సుబ్బారావు : అవునవును. నూటమూడు డిగ్రీలుందండి. ఏమిటో ఎప్పుడూ బుద్ధిగా చదువుకుంటాడండి. వీడి బుద్ధి చూసి మీకు జాలి కలగట్లేదూ. ఈ జ్వరం ఇంకా ఎందులోకి దారి తీస్తుందో, యూభాంగా ప్రాణం మీదకెత్తుతుందో అని భయంగా ఉందండి ...
అప్పారావు : ఒరేయ్!
సుబ్బారావు: అబ్బే ఏం లేదండి. బాధ కాగలేక కేక లేస్తున్నా డంతేనండి. వాళ్ళింటికి టెలిగ్రాం ఇద్దామంటే డబ్బు ల్లేవండి. కనీసం మీ రో పది రూపాయ లైనా సర్దితే...
అప్పారావు: నేను భరించలేన్రా, సుబ్బీ!
సుబ్బారావు: అంతసేపటికీ ఎక్కువై పోతున్నట్టుందండి. కనీసం డాక్టరికి చూపించడానికి ఏ పదైనా...మీ ఋణం తీర్చుకోలేం, సార్. మీ సాయం అంటే అప్పు తీర్చుకుని కాదండీ. మీ సాయం ఉంటే అది తీర్చుకోలే మంటున్నానండి. ఆంజనేయులు వారి గుండెలో రాముల వారుండేవారు. మా గుండెల్లో ఆంజనేయస్వామిగారే ఉన్నా రండి. నిజమండీ...మీ రెలాగైనా కనికరించాలి. ఏమండీ. అంత లేవంటారా? కనీసం పదైనా? పోనీ ఐదైనా? అభిమానపడి రూపాయైనా. ఏమిటీ చిల్లర్లే ఉందా. సర్లెండి అదే ప్రాప్తం అనుకుంటాం. అలాగేనండి. మంచిదండి. వెళ్ళి రండి. నమస్కారమండి!
( గుమ్మం దాకా వెళ్ళొచ్చి కుర్చీలో కూలబడ

## నా ఆస్తికి వారసుడు బుద్ధిహీనుడే

**ఒక తడు** తన కొడుకు బుద్ధిహీను డయ్యేంత వరకూ తన ఆస్తికి వారసుడు కారాదని వీలునామా రాసి చనిపోయాడు. ఈ వీలునామా అర్థమేమిటో తెలియక ఇద్దరు పెద్దమనుషులు జ్ఞానిగా పేరొందిన రబీ జోషువా కర్హాను అడిగి తెలుసుకుందామని అత డింటికి వెళ్ళారు.

ఇంటిని సమీపిస్తుండగా, జోషువా మహాశయుడు నోట్లో ఒక బెరడు ముక్క పెట్టుకుని తన పిల్లవాడితో బాటు కాళ్ళా చేతులా అంబాడుతూ ఉండడం చూచి, ఆ పెద్దమనుషు లిద్దరూ ఖంగారై పోయి, ఆ ఆట అయిపోయేంత వరకూ ఒక పక్కన కనిపించకుండా వదిగి ఉంచున్నారు.

ఆట పూర్తయి జోషువా ఇవతలికి వచ్చిం తరవాత మర్యాదగా అతడ్ని సమీపించి "ఈ వీలునామా అంతరార్థమేమై ఉంటుందని' అతడ్ని సంప్రదించారు. జోషువా ఒక్క నిమిషం ఆలోచించి, "ఆ తండ్రి ఉద్దేశం కొడుకును పెళ్ళి చేసుకుని సంతానం పొందమన్నట్లుగా కనిపిస్తున్నది. పిల్లల్ని కన్న తరవాత మనిషి బుద్ధిహీనుడి వలె వాళ్ళతో ఆడుకోవడానికి సిద్ధపడడం కళ్ళారా మీరే చూశారుగా?" అని నవ్వేశాడు.

- ప్రనీత్

తాడు )

అప్పారావు: ( గబుక్కున లేచి ) ఎంతిచ్చాడ్రా?

సుబ్బారావు: ఏమిటి?

అప్పారావు: డబ్బులు.

సుబ్బారావు: ఎవరు?

అప్పారావు: మన వానరుడు ఆంజనేయస్వామి

సుబ్బారావు: ఆయన అసలు రాందే.

అప్పారావు: వెధవ జోకులు ఏడవకు. ఇప్పటి దాకా నువ్వు మాట్లాడింది ఆయనతో కాదూ? అలాటి తప్పులూ ఉప్పులూ నా దగ్గర కుదరవు గాని, ముందిలా డబ్బు లియ్యి.

సుబ్బారావు: లేవురా, బాబూ! అసలాయన రాలేదురా, మగడా!

అప్పారావు: ( అటెడి జేబులు వెదికి నిరాశపడి ) నిజంగా రాలేదుట్రా? మరింత సేపూ నన్ను రోగిష్టి వెధవలా ఎందుకు పడుకోబెడుతున్నావురా? పైగా నా ప్రాణం మీదకే వస్తుందని పేల్తావుట్రా, మిత్రద్రోహీ!

సుబ్బారావు: అసలా, బాబూ! ఒకవేళ మన వానరుడు వస్తే ఎలా టోపీ వేసి డబ్బు తీసుకోవాలా అని రిహార్సల్ వేశానంతే. నన్ను నమ్ము. నీ డిగ్రీల మీదొట్టు.

అప్పారావు: చంపేశావ్ ( నిరాశగా కూలబడి ) ఇంకా పైన రిచ్చాడేమో—సాంబారిడ్లీ తిందామని ఇందాకట్నుంచి లొట్ట లేస్తున్నాను.

సుబ్బారావు: లొట్టలూ, లొట్టు పిట్టలూ తరవాత ముందు పైన ల్నాలికే మార్గం చూడ్రా, చిట్టినాన్నా!

అప్పారావు: చూస్తున్నా, చూస్తున్నా (పచార్లు చేస్తూ ) ఎంత ప్రతిమాలినా హోటల్ అయ్యరు కరగడు. మనింటి ఓనర్ కరగడు.''

సుబ్బారావు: కరిగితే వానరుడే కరగాలి.

అప్పారావు: అబ్బెబ్బే లాభం లేదోయ్. నల్ల రాళ్ళు తెలుసుగా? అవెప్పుడైనా కరగటం చూశావా?


సుబ్బారావు: వూహూ

అప్పారావు: ఈ ఆంజనేయస్వామీ ఆ బాపతే. పూర్వ జన్మలో ఆయన వల్ల రావణాసురుడు. అప్పుడు నేనే ఆయన్ని సంహరించాను. అయినా ఆ లక్షణాలు పూర్తిగా పోకుమనింటి యజమానిగా మానిగా పుట్టాడు.

సుబ్బారావు: గట్టిగా అనకు—బడితె పుచ్చుకుంటాడు.

అప్పారావు: ఆయ నిక్క డెక్కడుంటాడోయ్. వాళ్ళమ్మాయికి సంబంధం కోసం కాళ్ళరిగి పోయేలా వూళ్ళట్టుకుని తిరుగుతున్నాడు.

సుబ్బారావు: వాళ్ళమ్మాయి కళ్యాణం కథ వదిలేసి మన కథకి రారా, అప్పీ! అంతకంతకీ నీరసం వచ్చేస్తూంది గానీ.




అప్పారావు: ఐడియా...వెరీ బ్రిలియంట్ ఐడియా!

సుబ్బారావు: బ్రిల్లియన్ట్ క్రైక్ వాడావా?

అప్పారావు: నోర్ముయ్యరా, ఇడియట్! బై దిబై మన ఎదురింట్లో రాణి అనే అందాల భరిణె వున్నది తెలుసా, మిత్రమా?

సుబ్బారావు: రాణియే కాదు, రాజా! ఆమె కొక మీసాల తండ్రి, పిషన్ల తల్లియూ, పొగరుబోతు అన్నగారున్నూ గలరు.

అప్పారావు: అయినవూ ఫరవాలేదు. ఈ గ్రేట్ హీరో అప్పారావ్ ముందు వాళ్ళెన్నరున్నా తల లొంచి సలాములు చెయ్యక తప్పదు. మరి వెడతాను. వెళ్ళి రాణిని అప్పు అడిగేస్తాను.''

సుబ్బారావు: అయితే శ్రమమే దయచెయ్యి.

అప్పారావు: ( టేబుల్ దగ్గరి కెళ్ళి ఈల వేస్తూ, తల దువ్వి పౌడరాసుకుని స్టైల్‌గా నడుచుకుంటూ సుబ్బారావు దగ్గరి కొచ్చి ) హల్లో రాణీ! హౌ ఆర్యూ?

సుబ్బారావు: నేను సుబ్బారావున్రా, నాయనా! నీ కళ్ళకి చత్వారంకూడా వచ్చినట్లుంది కర్మ!

అప్పారావు: ష్. అనవసర ప్రసంగాలతో కాలాన్ని ఖర్చు చెయ్యద్దు.

సుబ్బారావు: నేనూ అదే చెబుతున్నా. తిన్నగా రాణి దగ్గరి కెళ్ళి అడిగెయ్.

అప్పారావు: అలాగే కాని, ముందు నువ్వు కాఫ్పేస్ రాణిలా యాక్టు చెయ్యరా, ఫూ కుమాన్. హల్లో రాణీ హౌ ఆర్యూ?

సుబ్బారావు: ( కీచుగా రాణిని అనుసరిస్తూ ) ఫైన్.

అప్పారావు: వెరీగుడ్. మిమ్మల్ని చూసిన మొదటి క్షణంలోనే అనుకున్నాను—ఈ అందాల అపరంజి బొమ్మ ఏ దివ్య లోకపు సీమల్నుంచి ఈ లోకపు పొలిమేరల్లో అడుగు పెట్టిందీ అని. చేపపిల్లల్లాంటి ఆ కళ్ళు ఏ దివ్య పురుషుడి కోసం అన్వేషిస్తున్నాయో కదా అనిపించింది. ఒక్కసారి ప్రత్యక్ష దేవర చేయి పట్టుకుంటే అటు పది జన్మలూ, ఇటు ఇరవై జన్మలూ ధన్యం అవుతాయనుకుంటూ కొండంత ఆశతో వచ్చాను. నన్ను నిరాశ పర్చకండి. నేను మీ భక్తుడ్ని. మీ ఆరాధకుడ్ని. ఒక్కసారి మీ చేతిని నా సందిట్లోకి తీసుకుని అలా లారెల్ అండ్ హార్డీలా నడవాలని నా చిరకాల వాంఛ. తీరుస్తారా, మిస్?...

సుబ్బారావు: నీ చక్కని చిక్కని బుగ్గల మీద నా కుడిచేత్తో కొట్టాలని మహ కోరిగ్గా ఉంది. తీరుస్తావా, అప్పీ?

అప్పారావు: షటప్! తన ఆనందాన్ని పొగిడిన ఏ యువకుణ్నీ—ఏ యువతీ అలా తీసి పారెయ్యదురా, రోగ్! చరిత్రని ఆ మూల నుంచి ఈ మూలవరకూ గాలించినా, శోధించినా అలా తీసి పారేసిన సంఘటన ఒక్కటి కూడా ఉండదురా, సుబ్బీ! ఓకే రాణీ! లెటజ్ వాక్...లలా లలా... లా...లా....

(ఒకరి సందిట్లో ఒకళ్ళు చేతులు ఉంచుకుని సంబరంగా అటూ ఇటూ తిరుగుతారు )

అప్పారావు: ఇంత చక్కని కంపెనీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు చెప్పడం తప్ప ఏమివ్వగలను నీకు? ఏమీ వద్దంటావా! అది నీ మనసు గొప్పతనం, రాణీ! అయినా, ఒక చిన్న కానుక ఇవ్వాలని నా మనస్సు తహతహ లాడుతూంది. ఏమి కావాలో కోరుకో... (జేబులోంచి పర్స్ తీయబోయి ) ఓ మైగాడ్!

సుబ్బారావు: ఏమైంది, నా రాజా!

అప్పారావు: పర్స్ మర్చిపోయాను, డార్లింగ్! ఒక ఫిఫ్టీ రూపీస్ అంటే ఒక ఏభై రూపాయిలిస్తారా...సాయంత్రం మా సుబ్బితో పంపించేస్తాను.

సుబ్బారావు: నా మొఖంలా ఉంది.

అప్పారావు: ఏమిటి?

సుబ్బారావు: నీ డైలాగ్స్ అండ్ అప్రోచ్‌మెంట్. నువ్విలాగే గనక మాట్లాడితే చాచి లెంపకాయ కొట్టడం ఖాయం. ఆ తరవాత నా దగ్గరి కొచ్చి ఏడ్వద్దు. ఇక నీ ఇష్టం.

అప్పారావు: నువ్వు ఉత్తుత్తి రాణివి గనుక అలా వాగాను గాని నిజం రాణి దగ్గర ఒళ్ళు దగ్గర పెట్టుకుని జాగ్రత్తగా మాట్లాడతా నోరేయ్, సుబ్బీ! నన్ను మరీ వెధవలా తీసి పారెయ్యకు మరి. నాటకాల్లో నాకు చాలా కప్పులూ, షీల్డులూ...ఐమీన్— పతకాలూ వచ్చాయ్.

సుబ్బారావు : అందులో సగం నువ్వు కొనుక్కున్నవే నని నాకు తెలుసు గానీ—ఒక వేళ రాణీ వాళ్ళమ్మ గాని, నాన్నగాని కప్పిస్తే ఏమంటావ్?

అప్పారావు : వాళ్ళ డాడీ కప్పిస్తే ఇంకేం—మన మాంసం ముక్క బ్రాందీలో పడ్డట్టే. (నటిస్తూ) నమస్తే, కరుణాకరంగారూ! నా పేరు అప్పారావు, బియస్సీ. మీ డాటర్‌కి మేచ్ గురించి మాట్లాడుదామని వచ్చాను.— అంటాను. వెంటనే ఆయన ఉప్పొంగిపోయి కమాన్ మిస్టర్ అంటూ ఆహ్వానించి, వద్దం టున్నా వినకుండా కాఫీ టిఫిన్లు పీకదాకా పెడతాడు.

సుబ్బారావు : (ఏడుపు ముఖంతో) మరి నాకురా?

అప్పారావు : నువ్వా నాకుదువుగానుండ్రా. ఆ తరవాత ఒక పెద్ద సొరకాయ పరపరమని కోసేస్తాను.

సుబ్బారావు : ఏమనీ?

అప్పారావు : కరుణాకరంగారూ! మా ఫ్రెండ్ జోగిం దర్—అమెరికాలో ఎం. బి. ఏ., చేసి ఒక పెద్ద ఫర్మ్‌లో చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా పన్జేస్తున్నాడు. వాడికి తల్లీ తండ్రీ లేరు. బంధువులు తెచ్చే సంబంధాలు నచ్చక...ఒరే అప్పారావ్ నీ కంటే బెస్ట్‌ఫ్రెండ్ ఎవరున్నార్రా. నువ్వో మాంచి అమ్మాయిని చూడు. నీకు నచ్చితే నేనొచ్చి తాళి కట్టేస్తాను. కట్నం గిట్నం జాన్తానహి. మంచి ఫామిలీ మంచి అమ్మాయి కావాలంతే అన్నాడు. వెంటనే నా మెదళ్ళో స్పార్క్‌లా మెరి సింది ఒక అమ్మాయి. మీ రాణే వాడికన్ని విధాలా తగిందని వెంటనే పరుగెత్తుకొచ్చాను— అంటాను.

సుబ్బారావు : దాంతో ఆయన బొజ్జ డమ్మని పేలి పోద్ది గాని, ఇంతకీ ఈ జోగిందర్ ఎవడ్రా?

అప్పారావు : ఒక ఆకాశరామన్న.

సుబ్బారావు : ఆ విషయం తెలిస్తే మక్కె విర గ్గొట్టి మసాలా రాసి మరీ పంపిస్తారింటికి!

అప్పారావు : నువ్వూరికే భయపడి నన్ను భయ పెట్టకోయ్. తెలుగుదేశంలోని ఆడపిల్ల తల్లి దండ్రు లెవరూ ఎవర్నీ తేలిగ్గా చూడర్రా. ఇక వారమ్మాయికి పెళ్ళి సంబంధాలు తెస్తే నెత్తిమీద పెట్టుకుని ఒక్క భక్తి పూజ చేస్తారనుకో.

సుబ్బారావు : సర్లే. పాయింటుకి రా.

అప్పారావు : ఆ తరవాతాయన ఆ సంబంధం కుదర్చమని మన కాళ్ళట్టుకోవడమూ, చార్జీం కన్నెప్పాయన్నగ్గర డబ్బులాడుక్కోవడమూ సీరి యల్‌గా జరిగిపోతాయ్.

సుబ్బారావు : వ్యవహారం కొంచెం ఇబ్బందికరంగా ఉంది గాని ఎందునైనా మంచిది. నువ్వొక్కడివీ వెళ్ళిరా, అప్పారావ్! నీకేమైనా అయితే నీ గురించి మీ వాళ్ళకి తెలియచేసే పుణ్యం కట్టు కుంటాను.

అప్పారావ్ : ఒకే! ఈ పుణ్యం వల్ల వచ్చే జన్మలో నీకు తప్పకుండా ఉద్యోగం రావాలని దీవించి పారేస్తున్నాను ఫో.


సుబ్బారావు : అంటే ఈ జన్మకింక ఉద్యోగ ప్రాప్తి లేదంటావా?

అప్పారావు : ఏమిట్రోయ్ సుబ్బారావ్! నే కింకా ఉద్యోగం వస్తుందన్న ఆశ వేళ్ళు పట్టుకుని వ్రేలాడుతున్నట్టుందే. పిచ్చిపిచ్చి ఆసలూ, ఆలో చనలూ మానేసి బ్రతుకు తెరువు గురించాలో చిద్దాం. లేకపోతే మనం ఆకలి చావులు చావ డమో, ఆత్మహత్య చేసుకోవడమో తప్ప మరో మార్గాంతరం లేదు.

సుబ్బారావ్ : సరేలే. ముందివాళ్టి తిండి కే దోలా వాల్డబ్బులు సంపాదిస్తే బ్రతుకుతెరువు గురించి తీరిగ్గా ఆలోచిద్దాం. కానోరేయ్! ఇక్కడ నా పేరు బయటపెట్టకు సుమీ.

అప్పారావు : ఆల్ రైట్. వస్తాన్రా, సుబ్బీ! ఇవాళ మన ప్రతాపం ఏమిటో చూపించక పోతే మనకి ఉద్యోగం వచ్చినంత ఒట్టు!

సుబ్బారావు : సరే. క్షేమంగా వెళ్ళి క్షేమంగా, లాభంగా తిరిగి రా. నాకు తుమ్మొస్తున్నట్టుంది... త్వరగా దగలడరా.




అప్పారావు : తుమ్మితే పనైనట్టేనోయ్. త్వరగా తుమ్ము.

సుబ్బారావు : ప్చ్...లాభం లేదు. రావటం లేదురా.

అప్పారావు : బోదురు కప్పలాంటి వెధవ ముక్కుంది ఎందుకూ—సమయానికి తుమ్మలేకపోతే. లీసి అవతా పారెయ్. బై బై, సుబ్బీ, టాటా (అంటూ నిష్క్రమిస్తాడు)

సుబ్బారావు : (గుమ్మందగ్గర నిలబడి) వీడి అసాధ్యం కూలా! వీడు నిజంగానే కరుణా కరంగారింటి కెళ్ళిపోయాడే. అరె—ఆయనో త్తవ్వురూ మాట్లాడుతున్నాడు. అదిగో ఒక టాక్సీ వాళ్ళింటి ముందాగింది. ఎందుకబ్బా? ఎవరెవరో దిగుతున్నారు. అప్పారావుగాడు వాళ్ళతో కలిసి పోయాడు. బాపురే! వీడు నిజంగా గుండెలు తీసిన బంటే (వెనక్కొచ్చి మళ్ళీ గుమ్మం దగ్గరి కెళ్ళి చూసి వస్తూ) వాళ్ళతోబాటే లోపలికి పోయాడు వెధవ. ఏం కోతలు కోస్తు న్నాడో, కొంపమీది కేం తెస్తాడో ఖర్మ!... (మళ్ళీ వెళ్ళి చూసి) ఇంకా రావటం లేదేమిటి చెప్మా? ఇంతసేపేం రాచకార్యాలు చక్క బెడుతున్నాడు వెధవ? కాఫీ, టిఫిన్లు అప్పనంగా లాగిం చేస్తున్నాడేమో వాళ్ళింట్లో...(ఏడుపు మొహం పెట్టుకుని, ముక్కు చీది) చేసుకున్న వాళ్ళకి చేసుకున్నంత మహాదేవని వాడి పనే బావుంది. వాడి చొక్కా పట్టుకుని వాడెనకాల పోయుంటే నేనూ తినేవాడ్ని స్వీటూ, హాటూ. ప్చ్...(మళ్ళీ వెళ్ళి చూసి) బాబోయ్, మా వానరుడు. మా. ఇంటాయన. ఇటే వస్తాడు కాబోలా, దేవుడా! సమయానికి అప్పిగాడు కూడా లేడు. (కంగారుగా తల తిరిగి మంచం మీద పడుకుని దుప్పటి కప్పుకుని చలి జ్వరం వచ్చిన వాళ్ళా వణికి పోతూంటాడు)

అప్పారావు : (ఈల వేసుకుంటూ, డాన్సేస్తూ నడచి వస్తాడు. చేతిలో అయిదు కొత్త పది రూపాయల నోట్లు పేకలా విడదీసి ఉంటాయ్) టటట్టాఁవ్ (మ్యూజిక్) సుబ్బారావ్... ఓ మై డియర్ సుబ్బారావ్! సుబ్బా శేరా—లేచి రారా. వచ్చి చూడరా. ఓ సుబ్బా రావ్...నా సుబ్బారావ్ (నోట్లు అతడి కళ్ళ ముందాడిస్తాడు)

సుబ్బారావు : (లేచి నోట్లవేపే వచ్చేస్తూ) ఇవి నిజంగా రూపాయలే!

అప్పారావు : ఏతోడు!

సుబ్బారావు : ఎక్కడివిరా?

అప్పారావు : మనకి ఉద్యోగం వచ్చిందోయ్.

సుబ్బారావు : (నీరసంగా) నీకా?

అప్పారావు : నాకే కాదు—నీక్కూడా.

సుబ్బారావు : ఏమిటీ. నిజమే?! ఒకసారి చెవిగిల్లరా, అప్పీ! నే వింటున్నదీ చూస్తున్నదీ అంతా నిజంగా నిజమేనా లేక కలా?

అప్పారావు : కలాకాదు వైష్ణవ మాయాకాదు,

లవి పగాయిచ్ ఫొటోగ్రఫీ లంరకన్నా కాదు (చెవి ఒడిలిప్పి) నిజంగా నిజంరా.

సుబ్బారావు : (చెవి నలుపుకుంటూ) అబ్బ. ఎన్నాళ్ళ కెంత మంచి వార్త చెప్పేవురా మై డియర్ ఫ్రెండ్! చెయ్యివ్వరా. హార్టీ కంగ్రాట్యులేషన్స్‌రా (షేక్ హాండిచ్చి) అవునూ ఉత్తరం దక్షిణాల్లేకుండా మన కేవ డిచ్చారా ఉద్యోగం.

అప్పారావు : ఒడిచ్చే దేవిట్రా బోడి ఉద్యోగం. మనమే సంపాదించాం గానీ, నీ డిగ్రీ కాగితం ఏదిరా? ఇన్నాళ్ళకి దాంతో పనొచ్చింది. మనం నిజంగా వెర్రి వెధవలమేంరా, సుబ్బీ! లేకపోతే నాలి గ్గీ నుకోడానికూ డా పనికిరాని ఈ కాగితా లట్టుకుని రోడ్లంట, ఆఫీసులంట తిరుగు తావా చెప్పు?

సుబ్బారావు : నువ్వేం చెబుతున్నావో నేనేం వింటున్నానో నాకేమీ తెలీడం లేదురా, అప్పీ!

అప్పారావు : గీతా రహస్యం అంత తేలిగ్గా వంట బట్టదు గానీ, ఇది చూడు—నీకే తెలుస్తుంది (అని ఒక నాలుగు కాగితాలు జేబులోంచి తీసిచ్చి, టేబుల్ దగ్గర కెళ్ళి సొరుగులోంచి రెండు డిగ్రీ కాగితాలూ, అట్టా తీసి కాగితాలని దాని కంటించి ఏదో రాస్తుం టాడు)

సుబ్బారావు : (కాగితాలు చూస్తూ) అబద్ధాల సత్యానందం.

తాలూకా ఆఫీసులో గుమస్తా. నర్సాపురం.

వయస్సు : 25 సం.

చదువు : బి. ఏ.

జీతం : రూ. 400.

ఆస్తిపాస్తులు : పెద్దగా లేవు.

కట్నం : 10 నుంచి 12 వేలు.

పిల్లల కుటుంబరావు, మల్లవరం.

పెద్దమ్మాయి 7 వ క్లాసువరకూ చదివింది. వయస్సు : 20 సం.

చిన్నమ్మాయి ఇంటర్ చదువుతోంది.

వయస్సు 18 సం.

పెద్దమ్మాయికి ఎకరం పొలం, అయిదువేలూ, చిన్నమ్మాయికి ఎకరం పొలం ఒక వేయీ కట్నం ఇస్తారు.

చిక్కుళ్ళ వంకాయమ్మ కొడుకు గుమ్మడిపండు. భీమవరం.

వయస్సు : 22 సం.

పొగాకు వ్యాపారం.

సంవత్సరి ఆదాయం : రూ. 500.

ఆస్తిపాస్తులు: రెండు ఇళ్ళు.

కట్నం : 8 నుంచి 10 వేలు.

ఈ స్టేటిస్టిక్సేవిట్రా, అప్పీ. పెళ్ళి కావల్సిన అబ్బాయిల, అమ్మాయిల జాతకాలు మన కెందుకురా? మనకే పెళ్ళీ పెడాకు ల్లేవుగానీ!

అప్పారావు : ఆ జాతకాలే మన జాతకాలు మారుస్తున్నాయిరా.

సుబ్బారావు : (నోరెళ్ళబెట్టి) ఇవా?!

అప్పారావు : అవే. ఒక్క నెల రోజులు మనం కష్టపడితే చాలు—ఇక చూసుకో...మన పేర్లీ చుట్టుప్రక్కల మార్మోగుతాయ్. మన ఈ ఆఫీసు ముందు కార్లూ, ఆటోలూ, రిక్షాలూ— ఒహో జనం క్యూలో నుంచుంటా రనుకో. ఈ గదేమిటే అని ఇదవ్వకు. మన వానరుడితో చెప్పా. సాయంత్రం వెల్లవేయిస్తాడు. వాళ్ళింట్లోని సోఫాకీ, కుర్చీలకీ కాళ్ళొచ్చి రే పిక్కడికి నడిచొచ్చేస్తాయ్ ...

సుబ్బారావు : నీకు నిజంగా మతి ఉండే మాట్లాడుతున్నావా లేక నాకే మతి ...


అప్పారావు : మతులు పోయేది మన క్కాదురా! మనల్ని చూసిన జనానికి. అసలేమయ్యిందో టూకీగా చెప్పేస్తాను విను. కరుణాకరం గారితో రెండు మాటలు మాట్లాడానో, లేదో ఒక టాక్సీ వచ్చింది.

సుబ్బారావు : అది నేనూ చూశాను.

అప్పారావు : అందులో ఒక పెళ్ళిళ్ళ పేరయ్యారుడు ఆంజనేయస్వామి కన్పించాడు. ఆయన తన కూతురు గజలక్ష్మికి సంబంధాంకోసం వెదుకుతున్నాడు కదా అంచేతే కాగితాల్లోని పది ఎడ్రస్సు లిచ్చి యాభై రూపాయలు వసూలు చేశా.

సుబ్బారావు : బాపురే. నీ బుర్ర అమోఘంరా, అప్పారావ్!

అప్పారావు : మనూళ్ళో అలాంటి పెళ్ళిళ్ళ పేరయ్యలు లేరు గనుక ఆ లోటు మనం తీర్చబోతున్నా మన్న మాట. ముందో పది రోజులపాటు ఈ చుట్టు ప్రక్కల వూళ్ళన్నీ తిరిగి పెళ్ళి కావలసిన వారి ఎడ్రెస్సులూ, వివరాలూ సేకరించేద్దాం. ఆడపిల్ల తండ్రులూ, మగ పిల్లల తండ్రులూ మన చుట్టూ తిరుగుతారు గనుక— వారిని కలిపి మధ్యలో మనం కమీషన్ పుచ్చుకుందాం. వెధవ ఉద్యోగాల కన్నా ఎక్కువ సంపాదిస్తాంరా. పైగా పెట్టుబడి లేని వ్యాపారం. పరోపకారం చేసే వ్యాపారం. ఏమంటావ్?



ఒక వరుడూ, అతగాడి తండ్రీ వచ్చారు—రాణిని చూట్టానికి.

సుబ్బారావు : బాగానే ఉంది.

అప్పారావు : ఆ పెళ్ళిళ్ళ పేరయ్యది ఏలూరట. పెళ్ళి కావల్సిన వారి ఎడ్రసులు సేకరించి పెళ్ళిళ్ళు కుదురుస్తూ కమీషన్ పుచ్చుకుంటాట్ట.

సుబ్బారావు : ఎట్టెట్టా!

అప్పారావు : అయిదు ఎడ్రసులు చెప్పినందుకు పాతిక రూపాయ తీసుకుంటాట్ట.

సుబ్బారావు : నిజమా! ఈ బిజినెస్సే బావుందిరా, గురూ!

అప్పారావు : అంచేతేగా... అందులో దిగుతున్నాం. నేను కరుణాకరం గారింట్లో కన్పించడం, కాఫీ ఫలహారా లందించటంలో తోడ్పడ్డంతో నేను కరుణాకరంగారి తాలూ కనుకుని ఆ పెళ్ళిళ్ళ పేరయ్య తన బైండు పుస్తకం పట్టుకోమని నా కిచ్చాడు. అందులో చూద్దును గదా—అన్నీ ఎడ్రస్సులే. వాళ్ళు కట్నాం గురించి మాట్లాడుకొంటోంటే అందులోవి నాలుగు కాగితాలు చించి జేబులో పెట్టుకున్నా. అవే ను వ్విప్పుడు చదివినవి.

సుబ్బారావు : మరి డబ్బెక్కడ్నుం చొచ్చిందీ?

అప్పారావు : చెబుతున్నా. వస్తూంటే మన వానరుడు

సుబ్బారావు : బుర్ర వూపేస్తున్నాను.

అప్పారావు : ఓకే. మన ఆఫీసుకి బోర్డు కూడ సిద్ధమయ్యిందిరా.

సుబ్బారావు : బోర్డా?

అప్పారావు : అంతవరకూ తను రాసిన అట్ట తెచ్చి చూపిస్తాడు. (దానిమీద—"ఇక్కడ పెళ్ళిళ్ళు కుదర్చబడును" అని వ్రాసి ఉంటుంది.)

అప్పారావు, సుబ్బారావు : (బోర్డు ఎత్తిపట్టుకొని) అయ్యలారా, అమ్మలారా, అఖిలాంధ్రప్రజలారా! ఇక్కడ పెళ్ళిళ్ళు కుదర్చ బడును గాన పెళ్ళి కావల్సిన అబ్బాయిలూ, అమ్మాయిలూ గల తల్లిదండ్రులంతా మమ్మల్ని సంప్రదించి మా సహాయ సహకారాలు పొంది తమ తమ శుభకార్యాలను నిర్విఘ్నంగా, శీఘ్రంగా నిర్వహించుకుని మమ్మల్ని ఆనంద పరచవలసిందిగా కోరి ప్రార్థించుచున్నాము.

ఇట్లు, భవదీయులు,

అప్పారావు అండ్ సుబ్బారావు.

(ఇద్దరూ వంగి ప్రేక్షకులకి నమస్కరిస్తుండగా తెర.) ★